ప్రజాశక్తి
ఆదివారం 13 ఏప్రిల్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదు : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : తిరుమల తిరుపతి దేవస్థానంపై వైసిపి నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఆయన వ్యాఖ్యలు సరికావని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శనివారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఇంటూరి మాట్లాడుతూ టిటిడిలో గోవుల మృతి భూమన చేసిన వ్యాఖ్యలు సత్యదూరమన్నారు. ప్రజలను దారితప్పించేలా వ్యాఖ్యలు చేయకూడదన్నారు. టిడిపిపై భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారని, అటువంటి విధానాలను మానుకోవాలని హితవుపలికారు. మతసామరస్యానికి కూటమి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నాయబ్ రసూల్, మహర్షి శీను, సవిడిబోయిన వెంకటకష్ణ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

తెలుగు తమ్ముళ్ల బరితెగింపు..!

భారీ వాహనాలతో కూలిన బ్రిడ్జి - చెన్నయ్, బెంగుళూరు అక్రమ రవాణా

ఉచిత ఇసుక మాటున టిడిపి నేతలు, అనుచరులు అక్రమ రవాణా చేస్తున్నారు. నిబంధనలు లేవు.. భయం లేదు.. అధికారులంటే లెక్కలేదు... జిల్లా వ్యాపితంగా అక్రమంగా విచ్చలవిడిగా ఇసుక సరిహద్దులు దాటిపోతుంది. మైనింగ్ అధికారులు కళ్లుమూసుకు కూర్చుంటున్నారు. కొందరు అధికారపార్టీ ఎంఎల్‌ఎలకు భారీగా ముడుపులు అందడంతో యథేచ్ఛగా బెంగుళూరు, చెన్నయ్ నగరాలకు టిప్పర్లు తరలిపోతున్నాయి. గతంలో 20 టన్నుల టిప్పర్లు తిరుగుతుండగా, వాటిని 40 టన్నులకు పెంచి తరలిస్తున్నారు. తాజాగా జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గం కలువాయి మండలంలో బ్రిడ్జి కుప్పకూలింది.. ఆ పరిణామాలతో ఆ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారపార్టీ నేతల తీరుపట్ల స్థానిక ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత ఇసుక మాటున అధికారపార్టీ నేతల ఆగడాలు అంతా ఇంతగా కనిపించడం లేదు...పోలీసులు, మైనింగ్ అధికారులు తనిఖీలు నిలిపేశారని తెలుస్తోంది. కొందరు ఎంఎల్‌ఎలకు నెలకు లక్షల్లో ముట్టుతున్నాయనే ప్రచారం సాగుతోంది. ఓ వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్యంషాపులు, ఇసుక జోలికి వెళ్లొద్దని, పార్టీకి చెడ్డపేరు తీసుకురావద్దని పదేపదే హెచ్చరికలు చేస్తున్నా అధికారపార్టీనేతల్లో మార్పు కనిపించడం లేదు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం ఆరాచకం చేసింది. తామంతా ప్రజలకు మేలు చేస్తాం. గత ప్రభుత్వంలా కాదు అంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చిన కొందరు నాయకులు తమ విధానాలు మార్చుకోవడం లేదని టిడిపి నేతలంటున్నారు. ఇటీవల జిల్లాలో 182 మద్యం షాపులకు డ్రా ద్వార లైసెన్స్‌లు దక్కించుకున్న విషయం తెలిసిందే. అనేక చోట్ల షాపులు తమకు వదిలేయాలని బెదిరింపులు , ఒత్తిడిలు తీసుకొస్తున్నట్లు తీవ్ర విమర్శలున్నాయి. ఈ విషయం సిఎం దృష్టికి వెళ్లింది.షాపులు మాకిస్తే సరే.. లేదంటే మీరు వ్యాపారాలు చేయ లేరంటూ తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. మద్యం షాపులను తమ అనుచరులకు అప్పగించిన అధికారపార్టీ నేతలు అక్కడ చికెన్ స్టాల్స్, కూల్‌డ్రింక్స్ షాపులకు తమవారికే కట్టబెట్టారనే ప్రచారం సాగుతోంది. మద్యం షాపుల వ్యవహారంలో అధికారపార్టీ నేతలకు చెడ్డపేరు వస్తుంది. ఇదే అదునుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. షాపులు దక్కించుకున్న అధికారపార్టీ నేతలు కొందరు తాము నష్టపోతున్నామని, ధరలు పెంచుకోవడం, మద్యం షాపులకు అనుకూలంగా ఉన్న చుట్టుపక్కల షాపులు తమ ఆధీనంలో ఉండేలా చేసుకున్నారు. మద్యం షాపుల విషయంలో అధికారపార్టీ నేతల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మద్యం బాబులది అదే పరిస్థితి. ఇప్పుడు ఇసుక రీచ్‌లు అధికార, అనధికారికంగా తోడేస్తున్నారనే విమర్శలున్నాయి. కోవూరు నియోజకవర్గం మినగల్లు, పల్లెపాడు, ఆత్మకూరు నియోజకవర్గం పడమటి కంభం పాడు, సర్వేపల్లి నియోజవర్గం విరువూరు రీచ్‌లు నడుస్తున్నాయి. రీచ్‌ల నుంచి పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుక తరలిపోతుందనే విమర్శలు వస్తున్నాయి. మైనింగ్ అధికారులను పట్టించుకోకుండా ఇష్టానుసారం తవ్వకాలు చేస్తున్నారు. నెల్లూరు నగరం మీదుగా రాత్రి, పగలు లేడా లేకుండా ట్రాక్టర్లు, టిప్పర్లు తిరుగుతూనే ఉన్నాయి. ఇసుక ఎక్కడికి వెళుతుందో ఎవరికీ అంతుపట్టడం లేదు. డంపింగ్ చేసి, అనంతరం ఇక్కడ నుండి చెన్నయ్, బెంగుళూరు ఇసుక అక్రమంగా తరలిపోతుందని తెలుస్తోంది. ఒకప్పుడు ఇసుక సరిహద్దులు దాటకుండా రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెట్టారు. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. అందుకే యథేచ్ఛగా తరలిపోతున్నాయి..

కలువాయి మండలం నూకలపల్లి గ్రామం వద్ద కుప్పకూలిన బ్రిడ్జి

కుప్పకూలిన బ్రిడ్జి

ఇసుక మాఫియా అగడాలు అంత, ఇంతగా కనిపించడం లేదు. నిబంధనలు ప్రకారం ఇసుక తరలించాలి. ఉచితంగా ఇసుక వస్తుందనే ఆశతో పెద్ద ఎత్తున వ్యాపారులు దిగారు. 12 చక్రాల టిప్పర్లతో 40 టన్నులు లోడ్ ఎత్తుతున్నారు. ఫలితంగా రోడ్లు, బ్రిడ్జిలు దెబ్బతింటున్నాయి. తాజాగా జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గం కలువాయి మండలంలో ఇసుక టిప్పర్లు భారీ లోడ్‌తో వెళ్లడంతో బ్రిడ్జి కుప్పకూలింది. శుక్రవారం రాత్రి తెలుగురాయి పురం నుండి భారీ టిప్పర్‌తో ఇసుక తరలించారు. మండలంలోని నూకలపల్లి గ్రామం సమీపంలో ఉన్న బ్రిడ్జి కుప్పకూలింది. టిప్పర్ కూడా అక్కడే ఇరుక్కుపోయింది. తెలుగురాయిపురం, కొలవపల్లి, నూకలపల్లి ప్రాంతాలకు ఈ బ్రిడ్జి మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. గత కొంత కాలంగా భారీ వాహనాలు వస్తున్నాయని అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. ఇప్పుడు బ్రిడ్జి కూలిపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఇసుక మాఫియా కక్కుర్తి వల్లే ఇలా జరిగిందని, తమ ప్రాంతంలో వెంటనే బ్రిడ్జి నిర్మించడంతోపాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఈ పరిణామాలు అధికారపార్టీ నేతలు, ప్రజా ప్రతినిధుల అవినీతికి అద్దం పడుతోందని స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు...

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

2025 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో నెల్లూరు జిల్లాకు రాష్ట్రంలో 5వ స్థానం లభించింది. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 87 శాతం, ప్రథమ సంవత్సరంలో 73 శాతం ఫలితాలు దక్కాయి. శనివారం రాత్రి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫలితాలు విడుదల చేశారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లిమెంటరీ నిర్వహిస్తున్నామని, మార్కుల తక్కువ వచ్చాయని భావించే వారికి రీవెరిఫికేషన్ చేస్తామని ఆర్‌ఐఒ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందొద్దని కోరారు. ఫలితాల కన్నా జీవితం ముఖ్యమని ఎలాంటి ఆఘాయిత్యాలకు దిగొద్దని విజ్ఞప్తి చేశారు.

ఇంటర్ ఫలితాల్లో జిల్లాకు 5వ స్థానం

◆ఫస్ట్ ఇంటర్ 73 శాతం,

◆ద్వితీయ సంత్సరం 87 శాతం ఉత్తీర్ణత

◆ఆందోళన వద్దు - ఆర్‌ఐఒ

విజయకేతనం చూపుతున్న కృష్ణచైతన్య విద్యార్థులు, యాజమాన్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 26,272 మంది విద్యార్థులు హాజరు కాగా, 19,282 మంది ఉత్తీర్ణులై 73 శాతంతో 7వ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 22,720 మందికి గాను 19,848 మంది పాసై 87శాతం ఉత్తీర్ణతతో 5వ స్థానాన్ని జిల్లా దక్కించుకున్నారు. గత సంవత్సరం ఫలితాలతో పోలిస్తే, మొదటి సంవత్సరం ఫలితాల్లో 69 ఉత్తీర్ణతా శాతంతో 8వ స్థానంలో ఉన్న నెల్లూరు జిల్లా, 4 శాతం పెరుగుదలతో ఇప్పుడు 7వ స్థానాన్ని పొందింది. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 81 ఉత్తీర్ణత శాతంతో 6 వ స్థానంలో ఉన్న జిల్లా, 6 శాతం పెరుగుదలతో ఇప్పుడు 5వ స్థానాన్ని పొందింది. ఈ ఫలితాల సాధనకు సహకరించిన విద్యార్థులకు, అధ్యాపకులకు, కళాశాలల సిబ్బందికి, తల్లిదండ్రులకు ఆర్‌ఐఒ శ్రీనివాసులు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

సప్లిమెంటరీ పరీక్షల వివరాలు

ఇంటర్మీడియట్ బోర్డు శనివారం విడుదల చేసిన ఫలితాలలో ఊహించిన మార్కుల్ని, ఫలితాన్ని పొందలేకపోయిన విద్యార్థుల సౌకర్యం కోసం మే 12 నుండి 20 వరకు రెండు పూటలా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిం చనున్నామని ఆర్‌ఐఒ తెలిపారు.

రీ-కౌంటింగ్, రీ- వెరిఫికేషన్ సౌకర్యం

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో సంతృప్తి చెందని విద్యార్థులు, తమ మార్కులను రీ-కౌంటింగ్, రీ-వెరిఫికేషన్ చేయించుకోవడానికి నిర్ణీత ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడానికి ఇంటర్మీడియట్ బోర్డు అవకాశం కల్పిస్తుందని ఆర్‌ఐఒ తెలిపారు. రీ-కౌంటింగ్ కోసం 260 రూపాయలు, రీ-వెరిఫికేషన్ కోసం రూ. 1300 ఆన్ లైన్లో ఈనెల 13 నుంచి 20 వరకు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

'అమ్మో'నియం గ్యాస్ లీక్..!

పలువురికి అస్వస్థత -వాటర్ బేస్ కంపెనీలో ఘటన..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అమ్మోనియా లీక్ కారణంగా పలువురు అస్వస్థతకు గురయ్యారు. అమ్మోనియా గ్యాస్ లీక్ ప్రభావం వల్ల కొంతమందికి కళ్ల మంటలు, ముక్కు, గొంతులో మంట, దగ్గు, వాంతులు వంటి లక్షణాలు కనిపించాయి. దాంతో ప్రాణభయంతో కూలీలు, సిబ్బంది పరుగులు తీశారు. ఏమి జరుగుతుందో అర్థం కాకపోవడంతో గందరగోళ పరి స్థితులు నెలకొన్నాయి. తోటపల్లిగూడూరు మండలం, వరకవిపూడి పంచాయతీ ధాపర్ వాటర్ బేస్ కంపెనీలో శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ కంపెనీలో 500 మందికిపైగా కూలీలు పనుచేస్తున్నారు. శనివారం ఉదయం కంపెనీకి పనుల నిమిత్తం వచ్చారు. ఒక్కసారిగా రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ నుంచి అమ్మోనియం గ్యాస్ లీక్ అయింది. అమ్మోనియం గ్యాస్ పీల్చడంతో సుమారు 10 మందికి పైగా కూలీలు అస్వస్థకు గురయ్యారు. వీరిలో కొందరి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారినట్టు తెలుస్తోంది. అమ్మోనియం గ్యాస్ లీక్ అయిన విషయాన్ని కంపెనీ యాజమాన్యం బయటకు పొక్కకుండా రహస్యంగా ఉంచేందుకు చేసిన కుట్ర విఫలమైంది. కేవలం కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణం అన్నది సుస్పటం. విషవాయువు గాలిలో కలిసిన సమాచారం తెలియడంతో కంపెనీ సమీపంలోని అనంతపురం గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ అమ్మోనియం గ్యాస్ లీక్ వల్ల చర్మం, కళ్లు, నోటి కుహరం, శ్వాసకోశంలో తేమతో తక్షణమే అమ్మో నియం హైడ్రాక్సైడ్ ఏర్పడుతుంది, ఇది చాలా కాస్టిక్ కణత్వచం లిపిడ్‌లకు అంతరాయం కలిగిస్తుంది. చివరికి సెల్యులార్ నాశనానికి దారితీస్తుంది. అమ్మోనియా గ్యాస్ లీక్ అయితే, అది గాలిలో వ్యాపించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుంది. ఈ పరిస్థితి స్థానికుల్లో భయాందోళన కలిగిస్తోంది. అమ్మోనియం గ్యాస్ లీక్ కావడంతో ఉలిక్కి పడ్డ కంపెనీ మేనేజ్‌మెంట్ గుట్టు చప్పుడు కాకుండా కూలీలను తరలించారు. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల చోటు చేసుకొన్న ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -గుడ్లూరు :అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఈనెల 14న గుడ్లూరు లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగే సభను విజయవంతం కావాలని గుడ్లూరు సర్కిల్ సిఐ జి మంగారావు ఆకాంక్షించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు జాషువా సాహిత్య సమున్నత సమస్త దమ్మ చక్ర ఫౌండేషన్ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుడ్లూరులో నిర్వహించ తలపెట్టిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలు విజయ వంతం కావాలని సిపిఎం నాయకులు జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అన్ని వర్గాల ప్రజలు కాపాడు కోవాల్సిన అవసరం ఆసందమైందని రాజ్యాంగం నిర్వీర్యం కాకుండా చూడాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ముప్పవరపు కిషోర్ గాండ్ల హరి ప్రసాద్ కోటేశ్వరరావు గంగోలు మాల్యాద్రి తాటిపర్తి రమేష్ పర్రి సుబ్బరాయుడు పాల్గొన్నారు

అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణలోఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎపిసిడి అసోసియేషన్, జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ, దమ్మచక్ర ఫౌండేషన్ ఆధ్వర్యం ఈనెల 1 నుండి జరుగుతున్న నివాళులు అర్పించు కార్యక్రమంలో భాగంగా 12వ రోజు శనివారం కందుకూరు సాహిత్య సాంస్కతిక సంస్థల వారి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళు లర్పించారు.కళ్యాణ భారతి సంస్థ అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శేషయ్య, కందుకూరు కళానికేతన్ అధ్యక్షులు దండోరా దాసు, అఖిల ప్రజా కళాకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాద రావు, జాషువా సాహిత్య సాంస్కతిక సంస్థ వ్యవస్థాపకులు, పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముప్పవరపు కిషోర్ ఉన్నారు.

చేవూరులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- గుడ్లూరు రూరల్ : మండలంలోని చేవూరులో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, సచివాలయ సెక్రటరీ ఇషా గ్రామంలోని సచివాలయ ప్రాంగణంలో పారిశుధ్య పనులు చేయించారు. ఖాళీ బ్రాందీ సీసాలు, జంగిల్‌ను తొలగించారు. ఎస్‌సి కాలనీలో ప్రొక్లెయిన్ సహాయంతో చెత్తను తొలగించారు. కాలనీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న జంగిల్‌ను తొలగించారు. సచివాలయ ప్రాంగణం చుట్టూ ఆకతాయిలు పట్టపగలే మద్యం తాగడం వల్ల ఆడపిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. పోలీసులు దీనిపై దృష్టిసారించాలని కోరుతున్నారు.

'మాలకొండ'లో కలశం పునరుద్ధరణ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఇటీవల గాలిగోపురం వద్ద ఐదు కళశములలో ఒక కలశం ప్రమాద వుశాత్తు విచ్చన్నమైంది. ఆ కళాశాన్నిశనివారం ఆగమ పండితులు విక్కిరాల లక్ష్మీ నరసిం హచార్యులు, వేద పండితులు, ఆలయ అదికారుల ఆధ్వర్యంలో పునరుద్ధరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.వీ సాగరా బాబు ఆగమ పండితులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఫీవర్ సర్వే

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని వేదాయపాలెం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని సప్తగిరి వీధిలో డెంగ్యూ పాజిటివ్ కేస్ ప్రబలిన ప్రాంతంలో నివారణ కార్యక్రమాలలో భాగంగా లార్వా సర్వే, పిడిపి వర్కర్, ఇండోర్ స్పేస్ స్ప్రే ఫీవర్ సర్వే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగం అధికారులు నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమాలను జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ పరిశీలించారు.ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో అనవసరపు నీటి నిలువలను లేకుండా చూసుకొని దోమల పెరుగుదల జరగకుండా చూడాలని తెలిపారు. రాత్రిపూట నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలన్నారు. నెల్లూరు పట్టణ ఎస్. యు. ఓ.లు , ఆరోగ్య కార్యకర్తలు ఆశాలు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రి కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : ఇంటర్ మొదటి ,రెండవ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియర్ రాష్ట్ర కార్యదర్శి కె. ధనలక్ష్మి

ప్రజాశక్తి-నెల్లూరు :ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేసిన సమ్మె కాలంలో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులతో కుదుర్చుకున్న ఒప్పందాలకు సంబంధించిన జిఒలను కూటమి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, లేదంటే మే 1వ తేది నుంచి దశల వారి పోరాటాలు చేస్తామని ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.దనలక్ష్మి పేర్కొన్నారు. శనివారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఆశా వర్కర్స్ స్కీమ్ ఏర్పడి 20 ఏళ్ల పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకోని ఆశా వర్కర్స్ యూనియన్ సాధించిన విజయాలు.. ఎదుర్కోవాల్సిన సవాళ్లు అన్న అంశంపై జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రధాని నరేంద్రమోడీ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలన్నింటిని కలిపి నాలుగు కోడ్‌లుగా రూపొందించడం దుర్మార్గమన్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమ్మె చేసే హక్కును సైతం లేకుండా చేసి కార్మికులను కాలరాస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఏమి చేయమని చెబితే మారు మాట్లాడకుండా చేసుకుంటూ పోతుందన్నారు. ఈ సమస్యలన్నింటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు మే 20వ తేదీన దేశ వ్యాప్త సమ్మె చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి,అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రతి సారీ ఆశా వర్కర్లపై అధికార పార్టీకి చెందిన నేతలు వేదింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.ఏఎన్‌ఎంలు ప్రతి చిన్న విషయంలో ఆశాలను చిన్నచూపు చూస్తూ మానసికంగా వేదించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.ఈ సదస్సులో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులుకె.లక్ష్మి, టి.వసుందర, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌బీ, రేణుక, రాజేశ్వరి, దిల్షాద్,కె.దనమ్మ ,కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె. ధనలక్ష్మి

ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన విద్యార్థులు

ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. జిల్లాలోని పలు కళాశాలల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు హర్షంవ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించాయి.

ప్రజాశక్తి-నెల్లూరు

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో నగరానికి చెందిన మున్సిపల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎప్పటిలాగా ఈ ఏడాది సైతం అత్యున్నత ప్రతిభను కనపరిచారు. శనివారం ఇంటర్ పరీక్షా ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ వెల్లడించింది. ఈ ఫలితాలల్లో అత్యున్నత ప్రతిభను కనపరిచిన విద్యార్థులను కమిషనర్ ఎం.సూర్యతేజ అభినందించారు.

'ఒవెల్' విద్యార్థులు విజయం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : నగరంలోని మాగుంట లేఔట్ వద్ద నున్న ఒవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో సత్తా చాటినట్లు ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్, ఒవేల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గంగిశెట్టి వేణు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో మొత్తం 55 మంది విద్యార్థులు 900 మార్కులకు పైగా సాధించారని కళాశాల నిర్వాహకులు తెలిపారు. ఎంపిసి విభాగంలో స్టేట్లో మూడో స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో నూ మంచి ఫలితాలు రాబట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్, ఒవేల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గంగిశెట్టి వేణు విద్యార్థులను సత్కరించారు. ఓవెల్ విద్యా సమస్యల సీఈవో రంగి శెట్టి ప్రమీల, జి ఎం. మహదేవ్, ఈ.డి.బాలు, ఏజీఎం గంగాధర్ మరియు టీం లీడర్స్ సుధీర్, రాము, పెద్దన్న,ఇతర అధ్యా పకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

'బిఆర్ ఆక్స్‌ఫర్డ్' విద్యార్థుల అద్భుత విజయం

ప్రజాశక్తి-కందుకూరు :ఇంటర్ ఫలితాలలో కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి,మెడికల్ అకాడమీ విద్యార్థులు ఎప్పటిలాగే వారి సత్తా చాటారు.జూనియర్ ఎంపిసి విభాగంలో టౌన్ ఫస్ట్ బి సాయి రూప 465/470,బి కార్తీక్ నాయుడు (465),ఎం హర్షిత్ చౌదరి (465),పి లోకేష్ (465),ఎస్‌కె ముస్తాక్ (464),పి కోటేశ్వరరావు (464),ఐ జయలక్ష్మి (464), కె శశికళ (464),ఎస్ మాధుర్య ,(464) అఖిల (464),ఎస్ వాసవి (464) మార్కులు సాధించారని తెలిపారు.జూనియర్ బైపిసి విభాగంలో టౌన్ ఫస్ట్ ఎస్‌కె .కనిజ్ ఫాతిమా 434/440,అలాగే జూనియర్ ఇంటర్ లో 460 కి పైగా మార్కులు 44 మంది సాధించారు.సీనియర్ ఎంపిసి విభాగంలో ఎస్‌కె జబీర్ సుల్తాన్ 988/1000,పి మురళి - (988),బి తేజస్విని (987), హర్షిత (987),ఎ పార్థు (987),జి జాహ్నవి (987),సీనియర్ బైపిసి విభాగంలో ఎస్‌కె రుఖియా984,ఎస్‌కె సుహానాసుల్తానా- 983, సీనియర్ ఇంటర్ లో 980 కి పైగా మార్కులు 27 మంది సాధించారు.ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడమే కాకుండా అత్యధిక ఉత్తీర్ణత శాతం బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు సాధించారు.ఇంతటి అసాధారణ ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను,కృషి చేసిన ఉపాధ్యాయులను బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్స్,తదితర సిబ్బంది ప్రత్యేకం గా అభినందించారు.



కృష్ణ చైతన్య విద్యార్థుల జయకేతనం

కృష్ణ చైతన్య విద్యార్థులు అన్ని గ్రూపుల్లోనూ అద్భుతమైన ప్రతిభ కనబరిచినట్లు విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి తెలిపారు. సీనియర్ ఎంటర్ బైపిసి విభాగంలో కె యామిని 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి స్టేట్ టాపర్గా నిలిచిందని తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో బివి చరణ్ రెడ్డి, ఎస్ శ్రావణి 1000 మార్కులకు 988 మార్కులు సాధించి స్టేట్ టాపర్గా నిలిచారని తెలిపారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో కె.సాత్వి శ్రీనిధి 470 మార్కులు గాను 465 మార్కులు సాధించి స్టేట్ టాపర్గా నిలిచిందన్నారు. షేక్ సోనియా 470 మార్కులు గాను 464 మార్కులు డి స్పందన ఏ పవన్ కుమార్ వి వర్షిత మరియు పిఆర్ లక్ష్మి 463 మార్కులు సాధించి టాపర్స్ గా నిలిచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

'నారాయణ ' ప్రభంజనం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని నారాయణ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో టౌన్ ఫస్ట్ సాధించారని ప్రిన్సిపాల్ ఎస్‌కెఎం సుబాని తెలిపారు.ఇంటర్ రెండో సంవత్సరం ఫలితాలలో టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థిని షేక్ రైజ 990 మార్కులు, శరణ్య 989, గీతిక 989 మార్కులు సాధించారనన్నారు.. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో కూడా 461 మార్కులతో శ్యామ్ అనే విద్యార్థి ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగింది. టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులను నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డి అభినందించారు.క్లస్టర్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ గన్నవరం సుధాకర్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. నారాయణ ఒలంపియాడ్ క్లస్టర్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి , ప్రిన్సిపల్ ఎస్కేఎం సుభాని, టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని క్యాంపు కార్యాల యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి అందజేశారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 47 మంది లబ్ధిదారులకి రూ. 47.84 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలోనే తమ ప్రభుత్వ ఈ 10 నెలల కాలం లో 183 కుటుంబాలకు 2.22 కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు.

నెల్లూరులో..

ఆత్మకూరులో మెగా జాబ్ మేళా

స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెలాఖరులో ఆత్మకూరులో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.

ప్రజాశక్తి-కందుకూరు టిడిపి కార్యాలయంలో శనివారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ది దారులకి పంపిణీ చేశారు నియోజ కవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 13 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1352070 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు ఎంఎల్‌ఎకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నాయబ్ రసూల్, మహర్షి శీను, సవిడిబోయిన వెంకటకష్ణ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కందుకూరులో..

పేదల సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు :పేద ప్రజల సంక్షేమమే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష్యమని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. శనివారం ఆయన టిడ్కో గహాల వద్ద స్వచ్ఛభారత్ నిర్వహించారు.గునుకుల కిషోర్, శ్రీపతి రాము,బోనుబోయిన ప్రసాద్, వర్షాచలం రాజేష్, పోలయ్య,షాభీర్, పి శ్రీకాంత్, వెంకట్ తాల్లూరి, ప్రశాంత్ ఉన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు : ముస్లిములకు నష్టం చేకూరే విధంగా వక్ఫ్ బిల్ సవరణ చట్టం ఉందని, ఈ సవరణను వ్యతిరేకిస్తూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.శనివారం నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడారు.

ప్రజాశక్తి-కందుకూరు : వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమీపంలో సిపిఐ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. సురేష్ బాబు మాట్లాడారు... సిపిఐ నాయకులు ఎర్రం శెట్టి ఆనందమోహన్, ఆదినారాయణ, బాల బ్రహ్మచారి, ఉప్పుటూరి మాధవరావు, కోటేశ్వరరావు, మహిళ సమాఖ్య కోశాధికారి ఇంద్రజ, బ్రహ్మానందం, జిలాని ఉన్నారు.

ఆదిత్య జూనియర్ కళాశాల జయభేరి

ఇంటర్ ఫలితాలలో ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఇంటర్ లో ఎంపీసీ గ్రూప్‌లో టి వంశీ 463/470, ఎం సోనియా 461/470, పి తనుజ 460/470, ఐ.కుసుమ 460/470 మార్కులు సాధించారు. 400 పైగా మార్కులను 43 మంది విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరెక్టర్స్ కష్ణారెడ్డి, వెంకట రెడ్డి అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రెండు బైకులు ఢీ

- ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ఒకరు మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ ఎం.రఘునాథ్ తెలిపిన వివరాల మేరకు.. పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రసూల్, అడుసుమల్లి వెంకటరమణయ్య బైక్‌పై గండిపాలెం నుంచి పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి వస్తుండగా తోటల చెరువుపల్లి గ్రామానికి చెందిన రమేష్, ప్రసాద్ బుల్లెట్ బైక్‌పై పెద్దిరెడ్డిపల్లి నుంచి తోటల చెరువుపల్లికి వెళుతుండగా మార్గమధ్యలో వీరభద్ర స్వామి ఆలయ సమీపంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వారిలో తీవ్రంగా గాయపడిన అడుసుమల్లి వెంకట రమణయ్య (65) ను మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ ఘటనతో పెద్దిరెడ్డిపల్లి అడుసుమల్లి వెంకటరమణయ్య కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు.

'ఉపాధి' కూలీలపై తేనెటీగల దాడి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం వేగూరు పంచాయతీ పరిధిలో శనివారం ఈ పథకం కింద కాలువ పనులు చేస్తున్న కూలీలపై ఆ ప్రాంతంలో ఉన్న తేనెటీగల తుట్టె కదలడంతో ఒక్కసారిగా ఈ తేనెటీగలు ఉపాధి హామీ పథకం కూలీలపై దాడి చేశాయి. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న డ్వామా ఎపిఓ మధుసూదనరావు యుద్ధప్రాతిపదికన సంఘటనా స్థలానికి చేరుకుని తేనెటీగల దాడిలో గాయపడ్డ 16 మంది కూలీలను సమీపంలో ఉన్న ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు తీసుకొచ్చారు. అక్కడ వైద్యులు యుద్ధప్రాతిపదికన వారికి తగు చికిత్సలు చేపట్టారు. ఈ తేనెటీగల దాడి కారణంగా ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని, ఆరోగ్యపరంగా అందరూ బయటపడ్డారని డ్వామా ఏపిఓ మధుసూదన్ రావు తెలిపారు. జరిగిన ఈ విషయాన్ని వెంటనే డ్వామా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

తప్పిన ప్రమాదం..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలవాగు సమీపంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడడంతో స్వల్ప గాయాలతో ఆటోలోని వ్యక్తి బయటపడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. జమ్మవరం గ్రామంలోని ఆటో నడుపుతున్న వ్యక్తి నక్కల వాగు దగ్గర ఎదురుగా వస్తున్న వాహనం సైడ్ ఇవ్వబోయి, ప్రమాదవశాత్తు వాగులో పడిపోయాడు. ఈ సంఘటన జరిగినప్పుడు ఆటోలో డ్రైవర్ తప్ప ఎవరూ లేకపోవడం వల్ల పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఆటో అతను యాక్సిడెంట్ మునుపే ఈ ఊరి గ్రామస్తులను వదిలి వెళ్లిన తర్వాత సమయంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఆటోలో ఉన్న వ్యక్తి స్వల్ప గాయాలతో హాస్పిటల్‌కు వెళ్లడం జరిగింది. ఏదేమైనా సరే ఈ యాక్సిడెంట్‌కు ప్రధాన కారణం నక్కల వాగు దగ్గర ఉన్న బ్రిడ్జి చిన్నదిగా ఉండడం, గుంతలమయంగా ఆ బ్రిడ్జి ఉండడం. అదే విషయాన్ని నాయకులకు, అధికారులకు పలుమార్లు గ్రామస్తులు తెలియజేసినా కొత్తగా బ్రిడ్జిని నిర్మించకపోవడం శోచనీయం. కావున ప్రభుత్వం, స్థానిక టిడిపి నాయకులు గమనించి ఆ బ్రిడ్జి స్థానంలో నూతనంగా ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

పాఠశాలలో పనుల పరిశీలన



ప్రజాశక్తి - ఉదయగిరి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం ఎంఇఓ-1 షేక్ మస్తాన్ వలి సందర్శించి పాఠశాలలో జరుగుతున్న మనబడి మన భవిష్యత్తు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాల తరగతులను మనబడి - మన భవిష్యత్తు నిధులతో నూతనంగా నిర్మించిన భవనాలకు మార్చాలని ప్రధానోపాధ్యాయులు వి.బాలకోటేశ్వరులకు సూచించారు. ముఖ్యంగా తమ క్లస్టర్ పరిధిలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సంప్రదించి 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేరే విధంగా ప్రతిరోజు ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.

అంబేద్కర్ జయంతోత్సవాలు

ప్రజాశక్తి-బిట్రగుంట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా విశ్వనాథరావుపేట పంచాయతీ ఇందిరా కాలనీలో బత్తుల రవిచంద్ర ఇంటి నుండి మేళ సన్నాయితో ఊరేగింపు తీసుకుని రామస్వామిపాలెం అంబేద్కర్ యూత్ వారి గ్రౌండ్ కి ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రామస్వామి పాలెంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతి సంవత్సరం వాలీబాల్ పోటీలు, ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారని, 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా పాట కచేరిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జై భీమ్ అంబేద్కర్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, అంబేద్కర్ యూత్ సభ్యులు గడ్డం రమేష్, దాసరి సునీల్, సుధా, ఎస్.కె, నూరుద్దీన్, నీలం సుబ్రహ్మణ్యం, ఆవుల సురేష్, మిట్ట అశోక్, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

టిటిడిపై అసత్య ప్రచారం

ప్రజాశక్తి-కావలి : టిటిడి గోశాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని, మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేపట్టారని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టిటిడిపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టిటిడిపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వృద్ధాప్యం కారణంగా టిటిడి గోశాలలో గోవుల సహజ మరణాల్ని దుష్ప్రచారం చేస్తున్న కరుణాకర రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు. టిటిడి గోశాలలో 100 ఆవులు చనిపోయాయని కరుణాకర రెడ్డి మాట్లాడటాన్ని అబద్ధాలన్నారు. ఎక్కడో చనిపోయిన గోమాత ఫోటోలను మార్ఫింగ్ చేసి టిటిడి గోశాలపై దురుద్దేశాలు ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. టిటిడి గోశాలలో గోవుల పరిరక్షణ సంరక్షణ కోసం దాదాపు 260మంది పని చేస్తుంటారని, ఇందులో భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

వక్ఫ్‌చట్ట సవరణపై నిరసనల వెల్లువ

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు

వక్ఫ్ చట్ట సవరణ పేరుతో ముస్లిం మైనార్టీల ఆస్తులను కాజేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందంటూ పలు ప్రజాసంఘాలు, ముస్లిం మైనార్టీ వర్గాలు ఆందోళన బాటపడుతున్నాయి. జిల్లాలో అధికార పార్టీల నాయకులు మినహా మిగిలిన అన్ని పార్టీలు ముస్లిం మైనార్టీలు చేస్తున్న ఆందోళనలకు సంఘీభావం తెలియజేస్తున్నాయి. అక్రమ మైనింగ్, ఎస్సీ, ఎస్టీ కేసుల సంబంధించి పోలీసులు అరెస్టు చేయకుండా ఉండేందుకు ముందస్తు బెయిల్ కోసం గడచిన పది రోజుల నుంచి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి న్యాయస్థానాల్లో పట్టువదలని విక్రమార్కుడిలా తనదైన శైలిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు జారీ చేయడంతో దేశం వదిలి వెళ్లడం కాకాణికి అవకాశం లేకుండా పోయింది. ఇదిలా ఉంటే పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేసే సమయానికి కంటే ముందే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దేశం వదిలి వెళ్లిపోయి ఉంటారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా అక్రమ మైనింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసు కాకుండా ఎస్సీ, ఎస్టీ కేసు సైతం నమోదు కావడంతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్ కావడం తప్పనిసరి పరిస్థితుల్లో కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సుంకం పేరుతో గ్యాస్, పెట్రో, డీజిల్ ధరల పెంపు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల ప్రజలు తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజా మద్దతుతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు నగరంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. 30యేళ్లు కార్పొరేషన్ కార్యాలయంలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, ఆప్కాస్ విధానంలో పనిచేస్తున్న 90మంది కార్మికులను ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అధికారులు ఉద్యోగాల నుంచి తొలగించడాన్ని ఏపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ తప్పుబట్టింది. అంతే కాకుండా గడిచిన రెండు నెలల నుంచి వేతనాలు అందజేయకుండా నిలిపివేయడం దారుణమంటూ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళనలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ వేతనాలు అందజేస్తున్నారని, అయితే కేవలం నగర కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులకు నిధులు లేవని పేర్కొంటూ వేతనాలు నిలిపివేయడం దారుణమన్నారు. అంతే కాకుండా జీవితం కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయలు బిల్లులు చెల్లించడానికి మాత్రం నిధులు ఎక్కడనుంచి వచ్చాయని ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధికారులు కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

సమస్యల పరిష్కారమే ఇంటింటికీ ఎంఎల్ఎ లక్ష్యమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "సమస్య మీది! పరిష్కారం నాది!" అనే నినాదంతో చేపట్టిన "ఇంటింటికీ ఎంఎల్ఎ" కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శనివారం కావలి పట్టణంలోని 25 వవార్డులో ఆయన పర్యటించారు. వార్డులోని ప్రతివీధిలో పర్యటించిన ఆయన ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పటి కప్పుడు తీర్చగల సమస్యలను తక్షణమే పరిష్కరించారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్థంబాల మార్పునకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇల్లు లేని వాళ్ళు, పెన్షన్ రాని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలని అధికా రులను ఆదేశించారు. అనంతరం టిడిపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజల వద్దకే తాను వచ్చి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు కూడా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. పలు చోట్ల కొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా వెంగళరావు నగర్‌లోని ఇంటి స్థలాల సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. 1978 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వెంగళరావు ఆదర్యంలో ఇక్కడ ఇళ్లపట్టాలు ఇవ్వడం జరిగిందని, కానీ కొన్ని స్థలాలు మాత్రం మామూలుగా ఉన్న, మరికొన్ని స్థలాలు మాత్రం 22-ఏలో ఉన్నాయని వివరించారు. అవగాహన లేని కొంతమంది చేసిన కార్యక్రమాల వల్లే 22-ఏలో ఉన్నాయని వివరించారు. వాటికి త్వరలోనే పరిష్కారం చూపుతా మని ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేదని తెలిపారు. పరిశుభ్రమైన పచ్చదనం తో కూడిన విధంగా కావలిని ఉంచాలని, ఎక్కడైతే డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండి డ్రైనేజ్లు డ్యామేజ్ అయి ఉంటాయో, సిమెంట్ రోడ్లు ఎక్కడైతే డామేజ్ అయి ఉంటాయో వాటన్నిటిని కూడా రిపేర్లు చేసి, రోడ్లన్నీ కూడా బాగా ఉండేటట్టు చేయడమే లక్ష్యమన్నారు. కొత్తగా ఎక్కడైతే నూతన రోడ్లు వేయాలి?, కొత్తగా ఎక్కడైతే డ్రైనేజుల్లో వేయాలో.. వాటిని గుర్తిం చడం, వీధి దీపాలు వెలుగుతున్నాయా.. లేదా.. వెలగని పక్షంలో వీధి దీపాలు వెలిగేలా చూడటం, ముఖ్యం వచ్చేది ఎండాకాలం కాబట్టి ప్రజలందరికీ మంచి నీరందేలా చూడటం, అందుకోసం ప్రతి ఇంటికీ మంచి నీటి కుళాయి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలతో నేరుగా మమేకమవడానికి ఇది అవకాశమని, ప్రజల బాధలు తెలుస్తున్నాయని, వాళ్ళ సమస్యలు తెలుస్తున్నాయని, ఎక్కడ ఏ సమస్య ఉందో వాటన్నిటిని కూడా అతి తొందరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నివేదిక ఇచ్చి వారి ద్వారా నిధులు మంజూరు చేయించి, ఈ ప్రాంతాన్ని అంతటిని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, తహశీల్దార్ పి.శ్రావణ్ కుమార్, మున్సిపల్ డిఈ సాయి రాం, వివిధ శాఖల అధికారులు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్‌బేస్‌లో ప్రమాదంపై విచారణ జరపాలి

మాట్లాడుతున్న సిఐటియు మండల కార్యదర్శి రాజా

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని అనంతవరం గ్రామంలోని వాటర్ బేస్ కంపెనీలో జరిగిన ప్రమాదంపై విచారణ జరిపించాలని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లో అమోనియం గ్యాస్ లీకై పదిమందికి పైగా కార్మికులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తుంది. ఈ సంఘటనపై అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వాటర్ బేస్ రొయ్యల ఫ్యాక్టరీ వద్ద ప్రమాదానికి గురైన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అంతేకాకుండా మూడు నెలల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమోనియం గ్యాస్ సంఘటనపై విచారణ చేపట్టాలని వాటర్ బేస్ కంపెనీ వద్ద ఆందోళన నిర్వహించి అధికారులను డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు ఫ్యాక్టరీలను పర్యవేక్షించి సేఫ్టీ మెజర్మెంట్స్ ని తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. బయట రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల స్థితిగతులపై జిల్లా అధికారులకు కనీస అవగాహన లేదని తెలిపారు. అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం ఎక్కడ అమలు కావడం లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రమాదానికి గురైన కార్మికులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీనివాసులు, సిఐటియు మహిళా నాయకురాలు కందిపాటి రమణమ్మ, ధారా సుబ్బయ్య, నాశిన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముదివర్తి సర్పంచ్ చెక్ పవర్ తాత్కాలికంగా రద్దు

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ముదివర్తి గ్రామసర్పంచ్ విడవలూరు నిర్మలమ్మ చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు ఎంపిడిఒ నగేష్ కుమారి ప్రకటనలో తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని ఉన్నత అధికారుల నుంచి ఉత్తర్వులు జారీ చేశారని ఉత్తర్వులను ముదివర్తి సర్పంచ్‌కు అందించారని ఎంపిడిఒ తెలిపారు.

'శ్రీచైతన్య'కు ఫస్ట్ ర్యాంకులు

ప్రజాశక్తి - కావలి : శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలలో కావలి శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులుయూనివర్సిటీ స్థాయిలో గుర్తింపు, కావలిలో టౌన్ ఫస్ట్ సాధించి, కళాశాల కీర్తి బావుటాను ఎగురవేశారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో పి.కృష్ణసౌజన్య 988/1000మార్కులతో పట్టణ స్థాయిలో టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. బైపిసిలో జూనియర్ ఇంటర్‌లో జి.ధనుష్కా 433/440 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించింది. సీనియర్ ఇంటర్ ఎం.పి.సి. విభాగంలో కళాశాలకు చెందిన ఎం.శివకృష్ణ 987/1000 ఉత్తమ ర్యాంక్ మార్కులు సాధించారు. పి.జస్వంత్ 986/1000, పి.హీనా రుక్సర్ 986/1000, పి.సాయి వర్షిణి 985/1000, బైపిసి విభాగంలో ఎన్. నాగచందన 981/1000, సి.ఇ.సి. విభాగంలో ఎన్.పూజిత 944/1000 మార్కులతో పట్టణ ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించారు. జూనియర్ ఎం.పి.సి. విభాగంలో ఎస్.డి. సాజిదా 465/470మార్కులతో టౌన్ సెకండ్, ఎం.దివ్య వాణి 464/470,ఆర్. లక్ష్మి సుహిత 463/440,ఎం. నిషిత 463/470, బైపీసీ విభాగంలో ఎం. నిహిత 427/440, టి. దీపిక 424/440, సి.ఇ.సి. విభాగంలో ఎం. రోహితా సంజన 477/500, ఆర్. హారిక 470/500 మార్కులతోటౌన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంక్‌లు సాధించారు. ఈ ఘన విజయాలను సాధించిన విద్యార్థులను శనివారం సాయంత్రం కళాశాలలో జరిగిన అభినందన సభలో ఘనంగా అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ ఎస్. వెంకయ్య, యాజమాన్యం, ప్రిన్సిపాల్ టి. లుకోధర్, అధ్యాపక సిబ్బంది అభినందించారు. బైపిసిలో రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన పి.కృష్ణ సౌజన్య వారి తండ్రి పిగిలి మాలకొండయ్య స్పందిస్తూ, తమ కుమార్తెకు రాష్ట్ర స్థాయి వచ్చేందుకు విద్యను బోధించిన అధ్యాపకులకు పేరుపేరునా ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు.

ఇంటర్ ఫలితాలలో టౌన్‌ఫస్ట్ 'శ్రీ వశిష్ఠ'

లక్ష్మీ హరిత సీనియర్ ఎంపిసి 991 మార్కులు

పూజితచౌదరి జూనియర్ ఎంపిసి 466 మార్కులు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో శ్రీ వశిష్ఠ జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థిని 991/700 మార్కులు తెచ్చుకుని టౌన్ ఫస్ట్ సాధించగా, జూనియర్ ఇంటర్ విద్యార్థిని వై.పూజితా చౌదరి 466/470 మార్కులతో పట్టణ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా శ్రీ వశిష్ఠ జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ కోట సురేంద్రారెడ్డి విద్యార్థులను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 4యేళ్లుగా తమ విద్యార్థులు టౌన్ ఫస్ట్ ర్యాంక్‌ను సాధిస్తూ ఉన్నారని, ఈ సంవత్సరం కూడా తమ కళాశాల కీర్తి ప్రతిష్ఠలను నిలిపారన్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్, సిబ్బంది ఘనంగా అభినందించారు.

టౌన్ ఫస్ట్ సాధించిన 'శ్రీ శ్రీనివాస'

ప్రజాశక్తి-కావలి

శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో కావలి, ఉదయగిరి రోడ్డులోని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిటిసి విభాగంలో ఎస్.కె సోనియా సుల్తానా 991/1000 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా, జూనియర్ ఇంటర్ ఎంపిటిసి విభాగంలో ఐ. రీతుప్రియ 464 /470 బి.చైతన్య 464/470 కే.షణ్ముఖ లక్ష్మి 463/470 ఎస్.వర్షిత 463/470 ఆర్.గీతాంజలి 463/470, పి.వి.ఎల్.తేజశ్రీ 462 /470, ఎస్.చందన 460/470, ఎస్.కె.రిజ్వానా 460/470మార్కులతో విజయం సాధించారు. పరీక్షలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ బట్టేపాటి అశోక్ కుమార్, డైరెక్టర్లు, అధ్యాపకులు అభినందించారు.

'శ్రీ మేధా'లో అద్భుత ఫలితాలు

ప్రజాశక్తి-కావలి

మార్చి -2025 ఇంటర్మీడియట్ ఫలితాలలో సీనియర్ ఎంపిసిలో ప్రథమ స్థానంలో సయ్యద్ హాఫిజునిసా బేగం 977/1000 ద్వితీయ స్థానంలో షేక్.సుహానా రెహమాన్ 961/1000 జూనియర్ ఎంపిసిలో దామ మాలతి 455/470 మార్కులు జూనియర్ బైపిసిలో బొక్క తనుశ్రీ 365/440 మార్కులు జూనియర్ సి.ఇ.సి.లో కోవూరు యశశ్రీ 471/500 మార్కులు సాధించారు. మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల కరస్పాండెంట్ పి.జానకిరామ్ అభినందించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి జానకిరామ్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలలో నిలబెట్టడమే కళాశాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ డాక్టర్ బెజవాడ రవికుమార్, కె.హరి నారపరెడ్డి, మాల్యాద్రి ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్లో 86శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్ర ప్రభుత్వం శనివారం వెలువడించిన ఇంటర్ ఫలితాలలో నందవరం మోడల్ స్కూల్‌లోని ఇంటర్ విద్యా ర్థులు 86శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ పి.లక్ష్మీనారాయణ తెలిపారు. సీనియర్ ఎంపీసీలో చైతన్య 912మార్కులు, మహిత 909 మార్కులు, తులసి 904 మార్కులు, బైపిసిలో సమీర 809మార్కులు, జూనియర్ ఎంపిసిలో జ్ఞాపిక 397 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

ఎపి మోడల్ స్కూల్లో ప్రభంజనం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని ఎపి మోడల్ స్కూల్లో విద్యార్థుల రిజల్ట్స్ ఈ విధంగా ఉన్నాయి. ప్రథమ సంవత్సరంలో గాను 73మంది విద్యార్థులకు గాను 34 మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 55మంది విద్యార్థులకు గాను 38 మంది విద్యార్థులు అర్హత సాధించారు. అదేవిధంగా మోడల్ స్కూల్‌లోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జోత్స్న అను విద్యార్థిని వెయ్యి మార్కులకు గాను 954 అత్యధిక సాధించింది. అదేవిధంగా ఫస్ట్ ఇయర్ ఎంపిసి గ్రూప్‌లో జస్వంత్ అను విద్యార్థి 470 మార్కులు గానూ 456 మార్కులు సాధించాడు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో సిఇసి గ్రూపు లో ఎం.హేమలత అను విద్యార్థిని 500 మార్కులు గాను 453 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల సిబ్బంది, ప్రిన్సిపాల్ శ్రీ దీపు అభినందన తెలియజేశారు.

'టిఎన్‌సి' కళాశాలలో 36శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులో ఉన్న టీఎన్సీ ప్రభుత్వ కళాశాలలో శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలు మిశ్రమంగా వచ్చాయి. జూనియర్ ఇంటర్లో మొత్తం ఎంపిసి, బైపిసి, సిఇసి గ్రూపులకు సంబంధించి 128 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో కేవలం 46మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. మొత్తం మీద జూనియర్ ఇంటర్లో 36 శాతం మాత్రమే ఫలితాలు రావడం పట్ల సం బంధిత పాఠాలు బోధించే అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల్లో మార్పు కోసం తాము నిత్యం శ్రమిస్తున్నా కేవలం కొంతమంది మాత్రమే తమ ఆవేదనను అర్థం చేసుకుంటున్నారన్నారు. సీనియర్ ఇంటర్లో మొత్తం ఎంపిసి, బైపిసి, సిఇసి గ్రూపులకు సంబంధించి 100మంది విద్యార్థులు హాజరు కాగా అందులో కేవలం 80మంది ఉత్తీర్ణులై 80శాతం ఫలితాలు సాధించారు. ఒకేషనల్ గ్రూపులో మాత్రం ఈ కళాశాలలో మిశ్రమ ఫలితాలు రావడం గమనార్హం. జూనియర్ ఇంటర్ ఒకేషనల్ పరీక్షలో 74మంది హాజరు కాగా 61మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 82 శాతం ఫలితాలు సాధించారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్ ఒకేషనల్ పరీక్షలో 24 మంది హాజరు కాగా 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 88శాతం ఫలితాలు సాధించారు. టిఎన్‌సి కళాశాల ఇంటర్ బైపిసి విద్యార్థిని సమీరా 972 మార్కులు సాధించి కాలేజీ టాపర్గా నిలిచింది.

ఎంఇఒకు యుటిఎఫ్ అభినందనలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండల ఎంఇఒ-1గా బాధ్యతలు స్వీకరించిన పోలుబోయిన రమేష్‌ను మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం యుటిఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి యుటిఎఫ్ డైరీ, పాకెట్ డైరీ అధ్యాపక దర్శనీలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పాఠశాలలో పలు సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ వి నారాయణ, వి సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు, జిల్లా బాధ్యులు ఆర్ నాగార్జున, హరిచంద్ర ప్రసాద్, కరిముల్లా, దామోదర్ రావు, కాంతారావు, చలపతి, మనోహర్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

నేడు కాటన్ సంచులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటలకు కావలి పట్టణంలోని రైతు బజార్ సెంటర్ వద్ద ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి ప్రత్యామ్నాయంగా, ఉచితంగా గుడ్డ సంచులు పంపిణీ చేస్తామని వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రజలు 8 గంటలకే రైతు బజార్ సెంటర్‌కు చేరుకుని సద్వినియోగం చేసుకోవాలని వేదిక కోశాధికారి టి.సుబ్బారామశర్మ పిలుపునిచ్చారు.

ఘనంగా గరుడ సేవ

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరులో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ చెన్నకేశవ స్వామికి ఘనంగా గరుడసేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ధర్మకర్త గణపతి సుదర్శన్ రెడ్డి ఇజ్జు గుడ్ ఆఫీసర్ ప్రధాన అర్చకులు భక్తులకు ఏర్పాట్లు నిర్వహించారు.

పోషకారంతోనే మెరుగైన ఆరోగ్యం

ప్రజాశక్తి-కావలి : సమాజంలో ప్రతిఒక్కరూ పోషహారం తీసుకొని మెరుగైన ఆరోగ్యం పొందాలని డాక్టర్ బి.ఎన్.మనీషా తెలిపారు. శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలోని మర్రిచెట్టు గిరిజన కాలనీలో 7వ జాతీయ పోషకార మహోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఒ సౌజన్య, లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్ సుహాసినీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని వెలగపాడు అంగన్వాడీ కేంద్రంలో వింజమూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఖాదర్ ఉన్నిసా, తిరుపతమ్మ పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు పొడిగింపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో (కేజీబీవీ) ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్, ప్రవేశాలకు దరఖాస్తులు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ బి.శ్రీలక్ష్మమ్మ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపిసి, గ్రూప్‌లో 40 సీట్లు, ఇంటర్ సెకండియర్ బైపిసి 5 సీట్లు, మాత్రమే మిగిలి ఉన్నాయని ఆమె తెలిపారు. 21వ తేదీ వరకు ఇంటర్ దరఖాస్తులు గడువు పొడిగించినట్లు తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలో 100శాతం ఫలితాలు

ప్రజాశక్తి-విడవలూరు

విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం జనరల్ మరియు ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలను విడవలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలసాధించిందని ప్రిన్సిపాల్ బీడీ దీనదయాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడవలూరు జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతోపాటు మంచి మార్కులను కూడా తెచ్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జనరల్ ద్వితీయ సంవత్సరం 100 శాతం ఫలితాలను, ప్రథమ సంవత్సరం 80 శాతం ఫలితాలను అదేవిధంగా ఒకేషనల్ నందు ద్వితీయ సంవత్సరం 97శాతం ప్రథమ సంవత్సరం 90శాతం ఫలితాలను సాధించినట్లు, ద్వితీయ సంవత్సరం జనరల్ నందు కళాశాల ప్రథమం అక్షయ 909 మార్కులను ఒకేషనల్‌లో కీర్తన 940 మార్కులను అదేవిధంగా ప్రథమ సంవత్సరం జనరల్ నందు ప్రథమం తేజ382 మార్కులు ఒకేషనల్ నందు హాజీరా 469 మార్కులను సాధించినట్లు తెలియజేశారు. ఇంటర్ విద్యార్థుల కోసంప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం సంకల్ప ప్రోగ్రామ్‌లు విద్యార్థులు మంచి ఫలితాలను సాధించడానికి ఎంతగానో దోహదపడ్డాయని తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం

ప్రజాశక్తి - ఉదయగిరి

ఇంటర్ ఫలితాల్లో వెనుకబడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ప్రాంత విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ మధు కిరణ్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ ఇంటర్ విద్యార్థిని లతీఫా 963 మార్కులు సాధించగా, జూనియర్ ఇంటర్ విద్యార్థిని అంజుమ్ 464 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. అలాగే ఓ ప్రయివేట్ కళాశాలలో సీనియర్ ఇంటర్ ఎంపిసి విద్యార్థిని వేదముఖి 987 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తా చాటారన్నారు. ఈ సందర్భంగా శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ సీనియర్ ఇంటర్‌లో 127 విద్యార్థులకుగాను 122మంది ఉత్తీర్ణత సాధించారని. జూనియర్ ఇంటర్‌లో 180మంది విద్యార్థులకుగాను 175 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు.

జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాల తిప్ప గ్రామంలో లోని ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం 76శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం 78శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ఆధ్యాపకులు కష్టం విద్యార్థుల కష్టంతో ప్రభుత్వ కళాశాలకు ఉత్తీర్ణత శాతం పెంచారని తెలిపారు.

'కెజిబివి' విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో డి.వెన్నెల 427/440, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బి.వెంకటసుప్రియ 932/1000 మార్కులు పొంది ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 77.14 ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 96.15శాతం సాధించి నందుకుగాను స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ అభినందనలు తెలియజేశారు.

సైడ్ కాలువలు నిర్మించాలి

ప్రజాశక్తి-సీతారాంపురం

మండల పరిధిలోని బసినేనిపల్లి సెంటర్లో రోడ్డుకి ఇరువైపులా సైడ్ కాలు నిర్మించాలని సిపిఎం ఉదయగిరి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి కోడె రమణయ్య పేర్కొన్నారు. ఈ మేరకు సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వెళ్ళుటకు దారి సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా సైడ్ కాలువలు నిర్మించినందున హైవేపై పడ్డ వర్షం నీరంతా రోడ్డుకి ఇరువైపులా ఉన్న ఇళ్లల్లోకి వచ్చి ఆ నీళ్లు బయటకు వెళ్లే మార్గం లేనందున తమ కుటుంబాలు వర్షపునీటిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాలువలు స్కూల్ పిల్లలకు దారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, టిడిపి నాయకులు ఇనిసెంట్ కానాల సిద్ధయ్య, బాధిత కుటుంబాలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- సీతారాంపురం : సీతారాంపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన స్థానిక ఉన్నత పాఠశాల 7వ తరగతి విద్యార్థులు గుజ్జల తేజస్విని, భాను ప్రసాద్‌లకు ఆర్థిక సాయం అందజేశారు. ఎపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉదయగిరి, దుత్తలూరు, మర్రిపాడు మండల శాఖ కార్యకర్తలు స్థానిక పాఠశాల విద్యార్థులు స్పందించి తమ వంతు సహాయం చేయడం వల్ల జమైన మొత్తం రూ.31,650 బాధిత చిన్నారులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్కె రంతు కాజా బేగం, ఉపాధ్యక్షులు జి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఓ నరసింహరాజు, సీనియర్ నాయకులు, ఏ ప్రసాదు, పిసిఎ ఎం.మాలకొండయ్య, కాసిం పీరా, బాల గురయ్యా, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the VIII Addl. District Judge : Nellore

O.S.No. 140 / 2024

Nagisetty Hari Gopal - Plaintiff
Vs
Kandragula Hruthi Rukmini - Defendant

Notice

To,
Kandragula Hruthi Rukmini,
W/o **K. Prasad,** Doing Aqua Business, Flat No.201, Lakshman Royal Gupta Apartments, 6th Street, Ramji Nagar, Nellore City.

పై నెంబరు గల కేసులో వాది తన ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాది అయిన మీ నోటీసు నిమిత్తం **తే08-05-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

I.M.Rama Lakshmi, B.Com., B.L.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the VIII Addl. District Judge : Nellore

I.A.No. 3 / 2025

O.S.No. 140 / 2024

Nagisetty Hari Gopal
- Petitioner/Plaintiff
Vs
Kandragula Hruthi Rukmini
- Respondant / Defendant

Notice

To,
Kandragula Hruthi Rukmini,
W/o **K. Prasad,** Doing Aqua Business, Flat No.201, Lakshman Royal Gupta Apartments, 6th Street, Ramji Nagar, Nellore City.

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనరు తన బాకీ రాబట్టుకొనుటకు పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని జప్తు కావించమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీ నోటీసు నిమిత్తం **తే08-05-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

I.M.Rama Lakshmi, B.Com., B.L.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Senior Civil Judge : Nellore

S.O.P.No. 15 / 2024

Peduru Kameswaramma - Petitoner
Vs
Nil - Defendant

జనరల్ నోటీసు

పై పిటిషనరుకు దత్తతల్లి గారు అయిన లేట్ **Kaduru Ramulamma** మరణించినందున ఆమె పేరుతో **ఎస్‌బిఐ బ్యాంక్** ఇందుకూరుపేట బ్రాంచ్ నెల్లూరు జిల్లాలో ఉన్న ఆమె యొక్క ఆస్తులు బ్యాంకు ఖాతాలు పెట్టుబడులు మొదలైన వాటిని చట్టపరంగా వారసత్వంగా పొందడానికి పై పిటిషనరు అయిన **Peduru Kameswaramma** ను వారసులుగా నిర్ణయించి వారసత్వ సర్టిఫికేటు పైకోర్టు వారిని ఇవ్వమని **ఎస్ఓపి నెం.15/2024** పిటిషన్ దాఖలు చేయగా ఆక్షేపణల నిమిత్తం **తేది: 24-04-2025** న వాయిదా వేసివున్నారు. కావున ఎవ్వరికైనా ఏలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడును.

టి.బాబురెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేటు, నెల్లూరు.